RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | శుక్రవారం 15 నవంబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 186 | పేజీలు: 4 | వెల: రూ.5/-

## గ్రూప్-4 ఫలితాలు విడుదల

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడిరచింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం గురువారం ఫలితాలు వెల్లడిరచింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

## జనావాసాల నడుమ రాజ్యమేలుతున్న

# మైనింగ్ మాఫియా

### అనుమతులు లేని అడ్డగోలు మైనింగ్ కార్యకలాపాలు?

- చుట్టూ వ్యవసాయ భూములు, రెసిడెన్షియల్ ప్లాట్లు.. మధ్యలో బ్లాస్టింగులు
- బాంబు బ్లాస్టింగులతో బండ రాళ్ళ వర్షం
- బ్లాస్టింగుల ధాటికి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న రాళ్ళు
- నిబంధనలకు విరుద్దంగా గుట్టల తవ్వకాలు
- వందల మీటర్ల లోతు బ్లాస్టింగ్లు, రాళ్ల తవ్వకాలు
- రాజకీయ పలుకుబడితో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియాగాళ్లు
- ఎప్పుడేమవుతుదోనని భయబ్రాంతుల్లో 3 గ్రామాల ప్రజలు
- ప్రజల ప్రాణాలతో చెలాగాటమాడుతున్న క్రషర్ నిర్వాహకులు
- మైనింగ్ రాయుళ్లకు కొమ్ముకాస్తున్న మైనింగ్, రెవెన్యూ యంత్రాంగం
- ఫిర్యాదులిచ్చినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు
- రాజ్యమేలుతున్న మైనింగ్ మాఫియాపై "ప్రభాత సూర్యుడు" పత్రిక అక్షర పోరాటం





ప్రజల ప్రాణాలతో చెలాగాటమాడుతూ మైనింగ్ మాఫియాగాళ్ళు రెచ్చిపోతున్నా..అక్రమ ఆదాయానికి అలవాటు పడిన ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. "కంచే చేను మేసిన చందంగా" ప్రభుత్వ ఆదాయన్ని కాపాడాల్సిన అధికారులే మైనింగ్ మాఫియకు కొమ్ము కాస్తున్నారు. కళ్ళ ముందే అడ్డగోలు మైనింగ్ అరాచకాలు నడుస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇదే అదునుగా మైనింగ్ మాఫియాగాళ్ళు రెచ్చిపోయి, ఇష్టారాజ్యంగా మైనింగ్ కార్యకలాపాలు చేస్తూ కోట్లు దండుకుంటున్నారు. అధికారులకు పిర్యాదులెన్ని వచ్చినా బుట్ట దాఖలే తప్ప చర్యలు మాత్రం శూన్యంగానే మిగిలిపోతున్నాయి.

2

ప్రభాత సూర్యుడు - నిఘా విభాగం



## రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

- దాడులతో అరచాకం సృష్టిస్తే కఠినంగా అణచివేస్తాం
- లగచర్లలో దాడిని ఉపేక్షించేది లేదు
- రైతులకు నష్టం చేసే ఉద్దేశ్యం లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ

..మిగతా 2లో

## రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

- గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి
- విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు
- రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం
- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు
- ఎస్బీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సిఎం రేవంత్



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో

..మిగతా 2లో



## తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రెండు పార్టీలు
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం దుర్మార్గం
- ప్రధానికి స్వాగతం పలకని వారు మాకు పాఠాలు చెబుతారా
- మిడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉండగా ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా.. అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

మొదటి పేజీ తరువాయి...

సిద్ధంగానే ఉంటుందని తెలిపా రు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల విరీద దాడి జరగడం మనవిరీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరోపించారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

## జనావాసాల నడుమ రాజ్యమేలుతున్న

# మైనింగ్ మాఫియా

కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూములు కంటబడితే చాలు..,రాజకీయ పలుకుబడి, అవసరమైతే ఆర్థిక బలంతో అడ్డదారిన నిబంధనలకు తూట్లు పొడుస్తూ మైనింగ్ అనుమతులు తెచ్చుకుంటారు..ఊర్లకు ఊర్లను మట్టిగలిపి పెద్ద ఎత్తున మైనింగ్ సామ్రాజ్యాని నడిపిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు మైనింగ్ మాఫియాగాళ్లు.

ఇక అసలు విషయానికి వస్తే..సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలంలోని పెద్ద కంజర్ల గ్రామ రెవెన్యూ పరిధి ప్రభుత్వ సర్వే నంబర్ 121 లో కొందరు వ్యక్తులు గత కొద్ది రోజులుగా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు నడిపిస్తున్నారు. స్థానిక ప్రజలను, చుట్టు ప్రక్కల గల ప్లాట్ల యాజమానులను, రియల్ ఎస్టేట్ వ్యాపారాలను భయభ్రాంతులకు గురుచేస్తూ.. కొండలను, గుట్టలను తొలచి వేస్తున్నారు. భారీ డొనేటర్లు, పెద్ద ఎత్తున పొటాషియం మందు పాతరలతో గుట్టలను బ్లాస్టింగ్ చేస్తున్నారు. మోతాదుకు మించి లోతు వరకు బ్లాస్టింగ్ లు చేసి రాళ్ళను తొవ్వుతున్నారు. ఆ బ్లాస్టింగ్ ధాటికి పెద్ద పెద్ద బండ రాళ్ళు వందల మీటర్ల కొద్ది ఉవ్వెత్తున పడుతుండటంతో రైతులు, స్థానికులు ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతున్నారు. చుట్టూ వ్యవసాయ భూములు, ప్రభుత్వ అనుమతులు ఉన్నటువంటి లేఔట్ లలో కొనుగోలు చేసిన ప్లాట్ల, జనావాసల నడుమ అక్రమంగా మైనింగ్ మాఫియా రాజ్యామెళుతుంటే రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం మాత్రం అటువైపు కూడా కన్నెత్తి చూడడం లేదంటే మైనింగ్ మాఫియా ఏ స్థాయిలో రాజ్యమేలుతుందో ఇట్టే అర్థమైపోతుంది. అధికారుల, మైనింగ్ మాఫియాగాళ్లకు మద్య లోపాయికారి ఒప్పందం, అవినీతికి నిదర్శనం ఇంతకంటే వేరే ఏముంటుదని విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో, ప్రైవేట్ ప్లాట్ల, జనావాసాల నడుమ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంత పెద్ద ఎత్తున యాదేచ్ఛగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలు ఎలా కొనసాగుతున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. మైనింగ్ మాఫియాగాళ్ల నుండి భారీ మొత్తంలో ముడుపులు చేతులు మారాయి కనుకనే మైనింగ్ మాఫియా రెచ్చిపోతున్నా..అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని..

మండల పరిధిలో పెద్ద కంజర్ల, శివ నగర్, రాళ్ళ కత్వ,



ఇంద్రేశం ప్రాంతాలలో మైనింగ్ కార్యకలాపాలు జోరుగా కొనసాగుతున్నాయి. విచ్చలవిడిగా స్టోన్ క్రషర్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ లను నిర్వహిస్తుండటంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయం గుప్పెట్లో బ్రతుకుతున్నారు. టిప్పర్ లారీల రాకపోకలతో రోడ్లన్నీ గుంతలమయమై మృతు కుహరాలుగా మారుతున్నాయి. ఇక రాత్రివేళల్లో వందల కొద్ది టిప్పర్ లారీలు తిరుగుతుండటంతో స్థానిక వాహణదారులు, ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తిరిగే దుస్థితి నెలకొంది. వందల కొద్ది టిప్పర్ లారీల రాకపోకలు నిత్యం కొనసాగుతుండటంతో గ్రామ ప్రజలు వాయు కాలుష్యంతో జీవిస్తున్నారు. తెల్లరేసరికి మంచు పొగ కమ్మినట్లు.. చెట్లు, ఇండ్లు, ఇంట్లో సామగ్రి మొత్తం తెల్లటి దుమ్ముతో నిండిపోతుంది. దీంతో ప్రజలు ఆసుపత్రి పాలు కాక తప్పడం లేదని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

> **ప్రజలకు అండగా.. అక్రమ మైనింగ్ మాఫియా, అవినీతి అధికారుల భరతం పట్టుడే లక్ష్యంగా త్వరలో అన్నీ ఆధారాలతో ప్రజల ముందు పెట్టేందుకు "ప్రభాత సూర్యుడు" సిద్దంగా ఉంది.**
> **- నిజం దాగదు.. వార్త ఆగదు**

### జిల్లా అధికారులు సైతం పట్టించుకోరు..!

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల పరిధిలోని పెద్ద కంజర్ల, శివ నగర్,రాళ్లకత్వ, వరుణ్ విహార లేఔట్ ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో ఇష్టారాజ్యంగా మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నా.. మైనింగ్ అధికారులుగాని, రెవెన్యూ అధికారులు గాని ఏమి ఎరుగనట్లు వ్యవహరిస్తున్నారు. నెలవారి మాముళ్ల మత్తులో పడి అటువైపు కూడా చూడరు, పట్టించుకోరు. పిర్యాదులొస్తే మాత్రం తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని, సిబ్బందిని పంపి పరిశీలిస్తామని దాటవేస్తారు తప్ప చర్యలు మాత్రం అస్సలు ఉండవు. ఏకంగా జిల్లా స్థాయి అధికారులకే పిర్యాదులిచ్చినా చలనం లేదంటే మైనింగ్ మాఫియా ప్రభుత్వ వ్యవస్థలను ఏ స్థాయిలో గుప్పిట్లో పట్టుకుందో కళ్ళకు కొట్టొచ్చినట్లు కనిపోస్తోందని స్థానికులు ఆరోపవస్తున్నారు.

### మైనింగ్ మాఫియాపై " ప్రభాత సూర్యుడు " అక్షర యుద్ధం

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రజల ప్రాణాలను కాల గర్బంలో కలిపేస్తూ, ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ, కోట్ల రూపాయలు ఘడిస్తూ ఇష్టారాజ్యంగా మైనింగ్ మాఫియా రాజ్యామెళుతుంటే ' దున్నపోతు మీద వాన పడ్డ ' చందంగా ప్రభుత్వ అధికారుల తీరు కనిపిస్తోంది. వారికి ప్రజల మొర వినిపించడం లేదు. పిర్యాదులిచ్చినా పట్టించుకోవడంలేదు. విధి లేని పరిస్థితుల్లో స్థానికులు, మైనింగ్ బాధితులు ప్రభాత సూర్యుడు పత్రికకు మొరపెట్టుకొన్నారు. అందులో భాగంగానే పటాన్ చెరు మండలంలోని పెద్ద కంజర్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని జరుగుతున్న మైనింగ్ పరిసర ప్రాంతాలను పరిశీలించింది. స్థానిక రైతుల, ప్లాట్ల యాజమాలుల, రియల్ వ్యాపారులను పలకరించి వారి మొర విన్నది. అందుకే " ప్రభాత సూర్యుడు" దిన పత్రిక మైనింగ్ మాఫియాపై అక్షర యుద్ధ మొదలుపెట్టింది. అధికారుల తీరుపై ఒక కన్నేసి పెట్టింది.



## పబ్లిక్ ఒపీనియన్



కష్టపడి పైసా పైసా కూడగట్టుకొని పెద్ద కంజర్ల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 107 లో అన్ని ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటైన వరుణ్ విహార లేఔట్ లో పిల్లల భవిష్యత్ కోసం మూడు ప్లాట్లు కొన్నానని, అప్పుడప్పుడు వచ్చి చూసుకుంటానని ప్లాట్ల యజమాని, పటాన్ చెరు నివాసి అన్వర్ పటేల్ తెలిపారు. తమ ప్లాట్లను ఆనుకొని వున్న ప్రభుత్వ భూమిలో (సర్వే నంబర్ 121) కొందరు అక్రమార్కులు పెద్ద పెద్ద బాంబులతో గుట్టలను, కొండలను కొల్లగొడుతున్నారు. దీంతో బండ రాళ్ళు ఎగిరి పడి తమ ప్లాట్లు ద్వంసం అవుతున్నాయి. నిర్వహకులను ఇదేమీటాని ప్రశ్నిస్తే, తమకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని, మీకు చాతనయింది చేసుకొమ్మని బెదిరిస్తున్నట్లు తెలిపారు. రెసిడెన్సియల్ ప్లాట మద్యలో మైనింగ్ కు అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తమ ప్లాట్లలో స్థిర నివాసాలు ఉంటే, బాంబు బ్లాస్టింగ్ ధాటికి వందల మీటర్ల ఎత్తు నుండి ఎగిరి పడుతున్న బండ రాళు ్ళ తమ ఇండ్లపై పడి తీవ్ర ప్రాణ నష్టం చేరుగుతుందని భయభ్రాంతులకు లోనయ్యారు. ఎన్ని సార్లు అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని తెలిపారు. తమ ప్లాట్లు ఉంటాయో లేక మైనింగ్ మాఫియా గాళ్ళు ప్లాట్లను తుడిచిపెట్టుకొని పోతారోనని ఆందోళగా ఉందన్నారు. స్థానికంగా సూపరిచితుడినైన నేను స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, జైలు జీవితం గడిపి, ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన నాకు ఇంతటి అన్యాయం జరుగుతుందని కలలో కూడా ఊహించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తమ ప్లాట్ల వద్ద అక్రమ మైనింగ్ ఆపేవరకు మళ్ళీ తనపోరాటం కొనసాగిస్తానని హెచ్చరించారు.

**- అన్వర్ పటేల్, తెలంగాణ ఉద్యమకారుడు, పటాన్ చెరు**



పటాన్ చెరు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నపెద్ద కంజర్ల , శివనగర్, రాళ్ళకత్వ గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 127 లో అక్రమంగా మైనింగ్ మాఫియా నడుస్తుందని, ఈ విషయమై తమ గ్రామాల తరపున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని శివనగర్ గ్రామానికి చెందిన 6 ఎకరాల రైతు, సామాజిక కార్యకర్త వీర్నాల సత్యనారాయణ అన్నారు. అయినప్పటికీ ఎటువంటి ఉలుకు పలుకు లేదని అన్నారు. పటాన్చెరు ఎమ్మార్వో కు సైతం లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చామని అన్నారు. మైనింగ్ శాఖ అధికారులకు కూడా రిటర్న్ కంప్లైంట్ పెట్టామని అన్నారు. నిత్యం బ్లాస్టింగ్లు జరుగుతుండడంతో దట్టమైన పొగ ఏర్పడి వాయు కాలుష్యంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, మూడు గ్రామాల ప్రజలు బ్లాస్టింగ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ.. స్థానిక పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతి నిధులు సమస్య పై దృష్టి పెట్టకపోవడం శోచనీయమని అన్నారు.

**- వీర్నాల సత్యనారాయణ, రైతు, సామాజిక కార్యకర్త, శివ నగర్**



పెద్ద కంజర్ల రెవెన్యూ పరిధిలోని 107 సర్వే లో గ్రామపంచాయతి అనుమతులతో వరుణ్ విహార లేఔట్ ఏర్పడిది. అందులో మొత్తం 152 ప్లాట్లు ఉన్నాయి. నిత్య ప్లాట్ల యాజమానులు వస్తూ వారి ప్లాట్లను చూసుకుంటున్నారు. ప్లాట్ల మద్యలో ఉన్న ప్రభుత్వ భూమి 121 సర్వేలో మురళి మోహన్ రెడ్డి, వివేక్ అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా బ్లాస్టింగులు చేపట్టారు. ఇటాచిలతో, జేసీబీలతో రాళ్ళను తవ్వి పెద్ద పెద్ద టిప్పర్ లారీలతో ప్లాట్లలోకి చొరబడి రవాణా కొనసాగిస్తున్నారు. ఏదేమీటాని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు. ప్లాట్ల ఓనర్ల తరపున ప్రజావాణిలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్కు రాత పూర్వకముగా వినతి పత్రం ఇచ్చామని అయినప్పటికీ ఇటువంటి ప్రయోజనం లేదు.

**- అండూరీ వినోద్ గౌడ్, రైతు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, పెద్ద కంజర్ల గ్రామం**

## పటాన్ చెరు ఎమ్మార్వో రంగారావు వివరణ

పటాన్ చెరు మండలం పెద్ద కంజర్ల, శివానగర్, రాళ్ళకత్వ సర్వే నెంబర్ 121 లో మురళీ మోహన్ రెడ్డి, వివేక్లు అక్రమంగా గుట్టలను పగులగొట్టి బ్లాస్టింగ్లు చేస్తున్నవాటికి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా అని పటాన్ చెరు ఎమ్మార్వోను ప్రభాత సూర్యుడు ప్రతినిధి ఫోనులో వివరణ కోరగా, విషయం తమ దృష్టికి చేరిందని, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు సర్వేయర్ లను బ్లాస్టింగ్లు చేస్తున్న ప్రాంతానికి పంపించినట్లు, వారి రిపోర్టు రాగానే స్పందిస్తామని వివరించారు.

## పటాన్ చెరు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఖజా మోయినోద్దీన్ వివరణ

ఇదే విషయమై పటాన్ చెరు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖాజా మైనుద్దీన్‌ను ప్రభాత సూర్యుడు సంప్రదించగా తమకు విషయం తెలిసిందని వెంటనే స్పాట్ కు వెళ్ళామని బ్లాస్టింగ్ లు జరుగుతున్నది నిజమేనని, మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకు పోతామని, తమ ఉన్నతడికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

మొదటి పేజీ తరువాయి...

మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా విరీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు విరీ రేవంత్ అన్న విరీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్టాం÷%–%రగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా విరీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ విరీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు.. విరీతో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్లతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం విరీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ విరీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. మహారాష్ట్ర, ర%ఖ%ర□ండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని.. దాన్ని వెలికితీయడం కష్టతరమైన పక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం పక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## అవిటితనంతో బాధపడుతున్న మహిళకు భరోసా కల్పించిన యువ నాయకుడు

**సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు:** భూర్గుపల్లి గ్రామానికి వలసవాదిగా వచ్చిన సోనీ తన చిన్నతనం నుండి అవిటితనంతో బాధపడుతూ ఎలాంటి ప్రభుత్వ పెన్షన్ కు దరఖాస్తు చేసుకుందామన్న సదరం క్యాంపు సర్టిఫికెట్ లేకపోవడంతో మూడుసార్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న సదరన్ క్యాంపు అవకాశం రాలేదు అని.అట్టి విషయాన్ని ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రామరాజు కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో ఆన్లైన్లో దరఖాస్తు చేయించి ఈరోజు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి సదరం క్యాంప్ కు తీసుకువెళ్లడం జరిగింది. మరో నెల రోజుల్లో తనకు సదరమ్ క్యాంప్ సర్టిఫికెట్ రాగానే ప్రభుత్వం అందించే వికలాంగుల పెన్షన్ కు దరఖాస్తు చెపియడం జరుగుతుంది అని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు యువ నాయకున్ని ప్రశంసించారు

# నేడు గురునానక్ జయంతి

## సిక్కు మతస్థులకు పరమ పవిత్రం

సిక్కులు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో గురునానక్ జయంతి ఒకటి. ఈ పండుగను ప్రతి సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. దీనిని 'గురుపర్వ' లేదా 'ప్రకాష్ పర్వ' అని కూడా అంటారు. సిక్కు మతాన్ని స్థాపించిన గురునానక్ దేవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పండుగను జరుపుకుంటారు. గురునానక్ దేవ్ జీ సిక్కు మతాన్ని స్థాపించాడు. ఇతను సిక్కు మతస్తుల మొదటి గురువు. గురు నానక్ జయంతి పండుగ సిక్కులకు చాలా ప్రత్యేకమైనది. ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ రోజున అన్ని గురుద్వారాల లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం గురునానక్ జయంతి పండుగను కార్తీక మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి తిథి నవంబర్ 15వ తేదీన వచ్చింది కనుక గురునానక్ జయంతి శుక్రవారమే జరుపుకుంటారు. ఈ సంవత్సరం గురునానక్ 555వ జయంతిని జరుపుకోనున్నారు. గురునానక్ 1469వ సంవత్సరంలో కార్తీక పౌర్ణమి రోజున జన్మించారని.. అప్పటి నుంచి నేటి వరకు ఆయన జయంతిని ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి



రోజున ఎంతో ఘనంగా జరుపుకుం టున్నారు. 'అఖండ మార్గం' గురునానక్ జయంతికి రెండు రోజుల ముందు నిర్వహించబడుతుంది. దీనిలో గురు గ్రంథ్ సాహిబ్ ను 48 గంటలపాటు నిరంతరం పఠిస్తారు. ఈ పఠనం గురునానక్ జయంతి రోజున ముగుస్తుంది. గురునానక్ జయంతి రోజున ఉదయం 'నగర కీర్తన' నిర్వహిస్తారు. నగర కీర్తనలో సిక్కులు షాబాద్ కీర్తనను పాడతారు. గురుగ్రంథ సాహిబ్‌ను ఊరేగింపులో తీసుకువెళతారు. ఈ రోజు గురుద్వారాల లో కీర్తనలు , ఉపన్యాసాలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇక్కడ గురునానక్ దేవ్ జీ బోధనలను వినిపిస్తారు. ఇలా సిక్కులు తమ గురువు చెప్పిన సందేశాలను గుర్తు చేసుకుంటారు. వాటి నుంచి ప్రేరణ పొందుతారు. అలాగే గురుద్వారాలలో ప్రత్యేక లంగర్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో అన్ని మతాలు, కులాల ప్రజలు ఒకచోట కూర్చొని భోజనం చేస్తారు. లంగర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం సమానత్వం, సోదరభావం సందేశాన్ని అందించడం. ఈ సందర్భంగా కొన్ని చోట్ల దీపాలు వెలిగించి గురుద్వారాలను అలంకరిస్తారు. ఈ రోజున ప్రజలు పేదలకు ఆహారాన్ని అందిస్తారు. బట్టలు దానం చేయడం, సామాజిక సేవకు సంబంధించిన పనులు చేయడం వంటి సేవ, దానధర్మాలను కూడా చేస్తారు.గురునానక్ దేవ్ జీ ఎల్లప్పుడూ సమానత్వం, ప్రేమ, సేవ, నిజాయితీ సూత్రాలను ఉద్ఘాటించారు. ఈ రోజున ప్రజలు కుల, మతాలకు అతీతంగా అందరి పట్ల సోదరభావం, సహన స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించాడు. గురునానక్ దేవ్ జీ భగవంతుని నామాన్ని జపించండి, నిజాయితీగా పని చేయండి.. పేదవారికి పంచి అనంతరం తినండి అని చెప్పాడు. ఈ పండుగ నిస్వార్థ సేవా స్ఫూర్తిని, మానవత్వం గురించి అయన చెప్పిన విషయాలు జీవితంలో అనుసరించడానికి, అమలు చేయడానికి ఒక పవిత్ర సందర్భం.



## బాలల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ

**సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు:** ఈరోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ సిద్దిపేట బాలసదనంలో పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారి చేత కేక్ కటింగ్ చేయించి పిల్లలకు ఫ్రూట్స్ మరియు బిస్కెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ దుర్గా మాట్లాడుతూ మహిళల పిల్లల రక్షణకు సిద్దిపేట జిల్లాలో పెద్దపీట వేయడం జరుగుతుందని మహిళలకు పిల్లలకు ఏ సమస్య ఉన్నా వెంటనే మహిళా పోలీస్ స్టేషన్కు రావాలని లేదంటే షీటీమ్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ బృందాలు భరోసా, స్నేహిత సెంటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

## చిలుకూరు మండలం బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలలో స్వపరిపాల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** మండలం లోని బేతవోలు , నారాయణపురం,జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు ప్రాథమిక పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలు వేసి పాఠాలు బోధించారు. పలువురు విద్యార్థులు ఉన్నత స్థాయి అధికారుల వేషధారణలు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురవయ్య, జిహెచ్ఎం గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## పల్లె పకృతి వనాన్ని సుందరికర్ణ పార్క్‌గా తీర్చిదిద్దిన కల్లూరు పంచాయతీ ఈ.వో నాగేశ్వరావు

**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** మేజర్ గ్రామపంచాయతీ పల్లె ప్రకృతి వనం జంగిల్ పెరిగిపోయి చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల సందర్శకులు ఇబ్బంది పడుతున్నారని, మండలం ఎంపీడీఓ మరియు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ ఈ ఓ నాగేశ్వరావు స్పెషల్ ఇంట్రెస్ట్ చూపించి, పల్లె ప్రకృతి వనాన్ని మొత్తాన్ని క్లీన్ చేపించి, సందర్శకులకు ఆహ్లాదకరంగా, కల్లూరు ప్రజలు వనభోజనాల వంటి కార్యక్రమాలు జరుపుకునే విధంగా, పిల్లలు ఆడుకునే విధంగా పల్లె ప్రకృతి వనాన్ని స్పెషల్ ఇంట్రెస్ట్ తో పునర్జీవం పోస్తున్నారు, ఈ క్రమంలోనే కొన్ని అరుదైన మొక్కలను కల్లూరు ప్రజల కోసం బహిర్గత పరిచినారు, ఆ అరుదైన మొక్కల వద్ద సందర్శకులు ఫోటో షూట్ చేసుకుంటున్నారు, కల్లూరు ప్రజలు స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ కి,ఈ.ఓ నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.





## బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ - భాగం

**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** పట్టణంలో ప్రాథమికో న్నత బాలికల పాఠశాల, మరియు హైస్కూలు నందు ఏర్పాటు చేసినటువంటి జాతీయ బాలల దినోత్సవం వేడుకలలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజచౌదరి పాల్గొని బాలబాలికలకు అందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ. స్వతంత్ర భారత రూపశిల్పి దేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జోహార్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని నిర్వహించుకునే ఈ వేడుకలలో పాల్గొనటం నాకు చాలా ఆనందంగా ఉందని, పిల్లలను జాతి సంపదగా భావించాలన్న పండిట్ నెహ్రూ ఆకాంక్షల మేరకు నేటి పిల్లలను భావి భారత పౌరులుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. నెహ్రూ సేవలను స్మరిస్తూ వారికి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,హెచ్ఎం, ఎంఈఓ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## స్వయంగా టీచర్‌గా బాధ్యత తీసుకొని చిన్నారులకు పార్క్‌లో పలు విషయాలపై అవగాహనా కల్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే

**సత్తుపల్లి -ప్రభాత సూర్యుడు:** నీలాద్రి అర్బన్ పార్క్ దర్శిని కార్యక్రమం లో భాగంగా ఈరోజు కల్లూరు అడవి మల్లెలా గురుకుల పాఠశాల 7 వ తరగతి విద్యార్థినీలతో కలిసి సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో స్వయంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తానే టీచర్ గా విద్యార్థినిలకు అర్బన్ పార్కులో చెట్లు, వన్యప్రాణులు, ప్రకృతి మరియు సింగరేణి బొగ్గు గనులు గురించి మరియు విద్యార్థినీలు భవిష్యత్తులో చదువులోనూ, ఉద్యోగ రంగంలో రాణించటానికి పిల్లలకు స్వయంగా వాళ్ళు సూచనలు, సలహాలు,పాఠ్యాలు నేర్పిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% శ్రీ రేవంత్ రెడ్డి కీ దర్శిని కార్యక్రమం పెట్టినందుకు ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే .అనంతరం పాఠశాల విద్యార్థి నిలతో కలిసి సంపక్త భోజనం చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో అడవి మల్లెల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.





## చైనా పర్యటనలో బాగంగా చెంజాన్ సిటీలో తుమ్మల యుగంధర్

**ఖమ్మం -ప్రభాత సూర్యుడు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ చైనా పర్యటనలో బాగంగా ఈ "చెంజాన్ సిటీ"లో ప్రపంచలో అత్యుత్తమ బ్యాటరీ ఉత్పత్తి కంపెనీల్లో ఒకటైన పవర్ ఏ.యం.పి డ్రోన్ టెక్నాలజీ సంస్థను సందర్శించి వ్యవసాయ రంగంలో డ్రోన్ ఉపయోగాల గురించి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సాంకేతికతను పెంపొందించడంలో బాగంగా "డ్రోన్" టెక్నాలజీని తెలంగాణా రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## భాగం ప్రభాకర్ చౌదరిని పరామర్శించిన జర్నలిస్ట్ బృందం



**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి అనారోగ్యానికి గురై ఖమ్మం తెలంగాణ హాస్పిటల్ లో వైద్యం పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో కల్లూరు తన గృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ యూనియన్ సభ్యులు బుధవారం భాగం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, యూనియన్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పరిగడుపు బాబురావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజు వేణు, ట్రెజరీ కావేటి రాధాకృష్ణమూర్తి, ఖమ్మంపాటి అప్పా రావు, తాళ్ళూరి సుమన్,బద్రి తదితరులు పాల్గొన్నారు.

# జనగణన... ప్రధాన సమస్యలు!



శీతాకాల పార్లమెంట్ సమావేశాలు త్వరలోనే జరుగను న్నాయి. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారిని నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయెజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్ధతిలో సాగడం మంచిపద్ధతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటిసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీ లకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్ధంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజకవర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామి క స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి. మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందన్నది రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.

# కార్తీక పౌర్ణమికి పూజలు, వ్రతాలు

## నదీ, సముద్ర స్నానాలకు ప్రాముఖ్యం... సాయంత్రం వేళ దీపాలు వెలిగించడం ప్రత్యేకత

కార్తీక పౌర్ణమి హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో ఒకటి. ఈ రోజున ఆకాశంలో చంద్రుడు పూర్తి ప్రకాశంతో ప్రకాశిస్తూ దర్శనం ఇస్తాడు. ఆ రోజు రాత్రి సమయంలో కూడా కాంతి వాతావరణం ఉంటుంది. అందుకే దీనిని దీపాల పండుగ అని కూడా అంటారు. కార్తీక పౌర్ణమి చాలా పవిత్రమైన పండుగగా పరిగణించబడుతుంది. ఈ రోజున విష్ణువు, శివుని పూజిస్తారు. ఈ రోజున పూజించడం దానం చేయడం వల్ల అనేక రెట్లు పుణ్యం లభిస్తుంది. ఈ రోజున కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ఆశించిన ఫలితాలను పొందుతారు. ఈ రోజున స్నానం, దానం, పూజలు చేస్తే సర్వపాపాలు నశించి మోక్షం లభిస్తుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమికు సంబంధించి అనేక పురాణ కథలు ఉన్నాయి. ఈ రోజున శ్రీకృష్ణుడు గీతా ప్రబోధించినట్లు ఓ నమ్మకం. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో కార్తీక పూర్ణిమను వివిధ రకాలుగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలు నదులలో స్నానాలు చేస్తారు, దీపాలు దానం చేస్తారు. ప్రత్యేక పూజలను చేస్తారు. ఈ రోజు దానం చేయడం వలన చాలా పుణ్యం లభిస్తుందని ఓ నమ్మకం. ఈ రోజున విష్ణువు లక్ష్మీదేవి లతో పాటు శివుడుని పూజిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున చంద్రుడు.. కుజుడు ఒకరి రాశిలో మరొకరు ఉంటారు. దీంతో ఈ రోజున అరుదైన యోగాలు ఏర్పడుతున్నాయి. కార్తీక పౌర్ణమి నాడు అర్ధరాత్రి గజకేసరి రాజయోగం ఏర్పడుతోంది. ఈ రోజున బుధాదిత్య రాజ్యయోగం కూడా ఏర్పడుతోంది. ఆ తర్వాత 30 ఏళ్ల తర్వాత కార్తీక పౌర్ణమి నాడు శశ రాజయోగం ఏర్పడుతుంది. శని 30 సంవత్సరాల తర్వాత కుంభరాశిలోకి ప్రవేశిస్తున్నాడు.




అటువంటి పరిస్థితిలో కార్తీక పౌర్ణమి రోజున దానాలు చేసినా అనేక రకాల ఫలితాలు దక్కుతాయని నమ్మకం. కార్తీక పౌర్ణమి రోజున నదీ స్నానమాచరిస్తారు. నదీ తీరం వద్ద దీపాలు వెలిగిస్తారు. కార్తీక పూర్ణిమ రోజున దీపదానం చేయడం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ రోజున నదిలో, చెరువులో దీపాలను విడిచి పెట్టడం వలన అన్ని రకాల సమస్యలు తొలగిపోయి రుణ విముక్తులు అవుతారని విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున ఇంటి ప్రధాన ద్వారం వద్ద మామిడి ఆకులతో చేసిన తోరణం కట్టి, ఇంటి చుట్టూ దీపాలు వెలిగించడం వలన జీవితంలో కలిగే అడ్డంకులు తొలగి సంతోషంగా ఉంటారు.

### ఎపి విభజన చట్టం మేరకు

# సీట్లు పెంచాల్సిందే

## పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు

## డీలిమిటేషన్ చేపడితే తప్ప న్యాయం జరగదన్న ధోరణి




ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# కార్తీక పౌర్ణమి వేళ గిరి ప్రదక్షిణం

శివం పంచభూతాత్మకం..పంచభూతాల స్వరూపుడైన శివుడు లింగరూపంలో వెలసిన 5 ప్రదేశాలే పంచభూతలింగాలు. వాటిలో ఒకటి అరుణాచలం. ఇక్కడ విశిష్టత ఏంటంటే దేవుడు కొండపై కాదు కొండే దేవుడిగా వెలసిన క్షేత్రం ఇది. ఇక్కడ శంకరుడు అగ్నిలింగంగా కొలువయ్యాడు. అగ్నితత్వానికి నిదర్శనంగా అరుణాచలం కొండ ఎర్రగా కనిపిస్తుంది. ఈ క్షేత్రంలో గిరిప్రదక్షిణ చేస్తే సాక్షాత్తూ పరమేశ్వరుడి చుట్టూ తిరిగినట్టే. అయితే కొండచుట్టూ ప్రదక్షిణం చేయడం వల్ల ఈ మార్గంలో చాలా ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వాటిలో 44 ప్రధానమైన ప్రదేశాలున్నాయి. ఇవన్నీ చూసుకుంటూ గిరిప్రదక్షిణ చేస్తే అద్భుతమైన ఫలితం పొందుతారు. అష్టదిక్పాలకులు అధిపతులుగా 8 శివలింగాలు.. 8 నందులు ఉన్నాయి. ఆలయ ప్రధాన గోపురం రెండో ప్రాకారంలో బ్రహ్మతీర్థం నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభించాలి...గోపురం కింద శక్తి గణపతిని దర్శించుకుని బ్రహ్మతీర్థంలో నీళ్లు తలపై చల్లుకుని...బ్రహ్మలింగానికి నమస్కరించాక ప్రదక్షిణ మొదలవుతుంది...ఈ క్షేత్రానికి అధిపతి రాహువు.. ఇక్కడ స్వామిని దర్శించుకుంటే దుష్టగ్రహబాధలు తొలగిపోయి కీర్తి ప్రతిష్టలు వస్తాయని భక్తుల విశ్వాసం.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215